సంపుటి :02 సంచిక :101 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 06, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 28

గరిష్ఠం : 36

## ఛత్తీస్ గఢ్ లో ఎన్ కౌంటర్

మావోయిస్టు పార్టీ అగ్రనేత భాస్కర్ మృతి



02

## గుండెపోటుతో తహసీల్దార్ మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్

05





# తీగలాగితే కదిలిన డొంక

### రూ.63.62 లక్షల నకిలీ, కాలం తీరిన విత్తనాలు, మందుల పట్టివేత

- పక్కా సమాచారంతో మొదట నాగారం, ఎలుకుర్తి హవేలీలో దాడులు
- నిందితుల సమాచారంతో హైదరాబాద్ మోహిదీపట్నం, సంగారెడ్డి జిల్లా చింతలచెరువుకు
- నకిలీ విత్తనాలు, మందులు విక్రయిస్తున్న రెండు ముఠాల్లోని ఏడుగురి అరెస్ట్
- మీడియాకు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్

తీగలాగితే డొంక కదిలింది. పక్కా సమాచారంతో హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం, వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామాల్లో దాడులు జరిపిన పోలీసులు విచారణలో లభించిన సమాచారంతో హైదరాబాద్ లోని మోహిదీ పట్నం, సంగారెడ్డి జిల్లా చింతలచెరువు గ్రామంలో రూ.63.62 లక్షల విలువగల నకిలీ, కాలం తీరిన పురుగుమందులు, విత్తనాలు పట్టుకున్నారు. వీటితో పాటు 166 కిలోల నకిలీ విత్తనాలు, 800 లీటర్ల గడ్డి మందు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసరమైన సామాగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రెండు వేరువేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకుని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువుతీరిన పురుగుమందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని టాస్క్ ఫోర్స్, పరకాల, గీసుకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో జయదీప్ గౌతమ్, ముద్దంగుల ఆదిత్య, మాచబోయిన తిరుపతి, అన్నం కుమార స్వామి, బెరిరెడ్డి మర్రిరెడ్డి, తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, విజయ్ జోసెఫ్ ఉన్నట్లు సీపీ తెలిపారు. వీరిలో జయదీప్ గౌతమ్, ఆదిత్య మోహిదీపట్నం, మాచపోయిన తిరుపతి పరకాల మండలం నాగారం, అన్నం కుమారస్వామి గణపురం మండలం చెల్పూరు, బెరిరెడ్డి మర్రి రెడ్డి ఎలుకుర్తి హవేలీ, సందీప్ రెడ్డి, విజయ్ జోసెఫ్ సంగారెడ్డి జిల్లా వాసులని సీపీ ప్రకటించారు.

- అక్షరదర్బార్, హనుమకొండ

02



# విచారణకు హాజరైన ఈటల

- కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై విచారిస్తున్న ఘోష్ కమిషన్
- నాడు ఆర్థిక మంత్రిగా విడుదల చేసిన నిధులపైనా ప్రశ్నలు
- నాపై గన్ గురిపెట్టినా నేను అబద్ధం చెప్పను... ఈటల రాజేందర్
- దోషులెవరో ముందు ప్రజలే తేలుస్తారు..
- విచారణ తర్వాత మీడియాతో చిట్ చాట్

05

కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ కుంగుబాటుతో పాటు అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ హయాంలో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ కమిషన్ ఎదుట బహిరంగ విచారణకు హాజరయ్యారు. కమిషన్ సభ్యులు హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ లో విచారణ చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ఈటల విడుదల చేసిన నిధులు, క్యాబినెట్ తీర్మానాలపై కమిషన్ అనేక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తున్నది. ఈటల ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరి, ఆ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. మేడిగడ్డ కుంగుబాటు అంశంలో ఇప్పటికే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు సైతం నోటీసులు అందుకున్నారు. 9న హరీశ్ రావు, 11న కేసీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉన్నది.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి



# ఇంటింటికి ఆరు మొక్కలు

- వనమహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

02




# కేవీకే ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

### ఖరీఫ్ సీజన్ లో పంటల సస్యరక్షణపై అవగాహన కార్యక్రమం

అక్షర దర్బార్, పరకాల : భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం కేవీకే మామునూరు సహకారంతో పరకాలలో నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ జే సాయికిరణ్ ప్రధాన శాస్త్రవేత్త రైతులకు 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ముందస్తు వ్యవసాయ మరియు పాడీపశువుల కు సంబంధించిన ప్రణాళికను రైతులకు వివరించడం జరిగినది. డా. ఇండోరియా క్రీడా ప్రధాన శాస్త్రవేత్త సస్య రక్షణ వారు మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించి వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. డా శ్రీధర్ ప్రధాన శాస్త్రవేత్త క్రీడ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సాయి కిరణ్, డా. శ్రీధర్, డా. ఇండోరియా, డా. సాయికిరణ్, సాయి చంద్ యంగ్ ప్రొఫెషనల్, ఎం ఏ ఓ ఎస్. శ్రీనివాస్ ఎఈఓ ఎమ్ శైలజ,రజాక్, ఎన్.అనిల్, రైతులు పాల్గొన్నారు.





# శంకరన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

### సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకుడు మోడెం మల్లేశం

అక్షర దర్బార్, కొత్తగూడ : సీపీఐ (ఎంఎల్) జనశక్తి రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి అలియాస్ శంకరన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకుడు మోడెం మల్లేశం అన్నారు. శుక్రవారం శంకరన్న వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గాంధీనగర్ గ్రామం వద్ద గల శంకరన్న స్మారక స్థూపానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం మోడెం మల్లేష్ మాట్లాడుతూ.. గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ సారథి కామ్రేడ్ శంకరన్న ఉద్యమానికి వెన్నెముకగా నిలిచి నిబద్ధతతో పనిచేశారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ కాలంలో అరెస్టయి నిర్బంధానికి గురయ్యాడని, అనంతరం గోదావరి లోయ ఉద్యమానికి మద్దతుగా కార్మిక వర్గ ఉద్యమాన్ని నిర్మించే వ్యూహాత్మక కర్తవ్యాన్ని స్వీకరించాడన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీబి సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బోర్ర ఆనంద్, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, శివరాత్రి కుమారస్వామి, కార్యకర్తలు రాజు, వీరన్న, సురేష్, స్వామి కామ్రేడ్ బోర్ర ఆనంద్ పాల్గొన్నారు





# పరకాలలో కాషాయ జెండా ఎగురవేస్తాం..

- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- బీజేపీ నేతలు పగడాల కాళీ ప్రసాద్ రావు, సిరంగి సంతోష్ కుమార్

అక్షర దర్బార్, పరకాల : స్థానిక ఎన్నికలలో పరకాలలో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజెపి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పిలుపునిచ్చారు. పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో శుక్రవారం పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ తొలి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరకాలతో సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాత ఎమ్మెల్యే చుట్టూ ఉండి పరకాలకు అన్యాయం చేసిన వ్యక్తులే నేడు కొత్త ఎమ్మెల్యే చుట్టూ ఉన్నారని పరకాల అభివృద్ధి చెందాలంటే ఒక బీజేపీ తోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్ , మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, బండి రవి, ధర్నా నారాయణ దాసు, బిజెపి నాయకులు ఎర్ర రామన్న, మారేడుగొండ భాస్కరాచారి, బాసని సోమరాజు, కుక్కల విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, నాగేల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, మహిళా నాయకురాలు కుక్కల సునంద, పావుశెట్టి సునీత, పావుశెట్టి శ్రీనివాస్, కానుగుల గోపీనాథ్, కోడెల లింగమూర్తి, కక్కు రాజు, ఆర్ పి సంగీత, బిజెపి పరకాల పట్టణ కమిటీ సభ్యులు, పరకాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మెరుగైన మానవ సంబంధాలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్
- చిట్యాలలో ఘనంగా సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ముగింపు వేడుక

అక్షర దర్బార్ చిట్యాల : క్రీడలు మానవ సంబంధాలు మెరుగుపరచడంతో పాటు దేహ సౌందర్యాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ముగింపు కార్యక్రమం జన్నె యుగంధర్ అధ్యక్షతన జరగగా ప్రశాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆటలకు యువత దూరమవుతున్న నేటి పరిస్థితులలో క్రీడలను ప్రోత్సహించాలని సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ క్రీడలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూపాలపల్లిని జిల్లా చేయడంతో పాటు అద్భుతమైన అభివృద్ధి చేసిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి తనయుడిగా ఆయన ఆశయ సాధనకు అహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. అనంతరం సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ విజేత కేకేఆర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.40వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల రమేష్ శశికాంత్ గౌడ్ జన్నె యుగంధర్ మాజీ సర్పంచ్ రాములు కార్యక్రమం నిర్వాహకులు వేల్పుల రాజ్ కుమార్ గడ్డం నితిన్ లవన్ బాబులు రంజిత్ వెంకన్న ప్రకాష్ కన్నా పూర్ణ యాదవ్ గురుకుంట్ల కిరణ్ సంగా రాజేందర్ కోడెల రాజమల్లు కోడెల నంది గొల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# నాగుర్ల ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తంగెళ్ళ రమ బాపు రెడ్డి కుమారుడు ప్రితమ్ రెడ్డి సాయి సుచిత్ర రెడ్డి ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారి వెంట వరికెల కిషన్ రావు, నాగూర్ల సంతోష్ రావు, దేవేందర్, యాకోబు రెడ్డి, నవీన్ రెడ్డి, శివరావు కిషన్ రావు, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్స్ నూతన కమిటీని సన్మానించిన వరికెల

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు, ఎర్ర లక్ష్మణ్ లను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా రైతులకు న్యాయం జరిగే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకదాసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**మావోయిస్టు పార్టీ అగ్రనేత భాస్కర్ మృతి**



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఒక్కొక్కరుగా ఎన్ కౌంటర్ లో బలి అవుతున్నారు. ఇటీవల జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో పార్టీ చీఫ్ నంబాల కేశవరావు, మొన్న సుధాకర్ మరణాలు మరవకముందే శుక్రవారం బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో పార్టీ తెలంగాణ కమిటీ సభ్యుడు మైలారపు ఆడేళ్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. ఈ ఆపరేషన్లో డీఆర్జీ, స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా బలగాలు పాల్గొన్నట్లు సమాచారం. జవాన్లు ఘటనా స్థలంలో భారీగా మావోయిస్టులకు సంబంధించిన మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. భాస్కర్ తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నది. అయితే.. ఆయన మృతిని ఛత్తీస్ గఢ్ పోలీసులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉన్నది.

# కేటీఆర్ కు 'సుప్రీం' నోటీసులు



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందని లోక్ సభ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం సక్కు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై పోలీసులు కేటీఆర్ పై కేసు నమోదు చేశారు. ఈ కేసును సవాల్ చేస్తూ కేటీఆర్ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటషన్ పై హైకోర్టు అనుకూలంగా స్పందించింది. దీంతో ఆత్రం సక్కు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై శుక్రవారం జస్టిస్ సంజయ్ కరోల్ విచారణకు స్వీకరించారు. ఈ మేరకు ప్రతివాది కేటీఆర్ కు నోటీసులు జారీ చేశారు. తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు.





# తీగ లాగితే కదిలిన డొంక

- పక్కా సమాచారంతో మొదట నాగారం, ఎలుకుర్తి హవేలీలో దాడులు
- నిందితుల సమాచారంతో హైదరాబాద్ మోహిదీపట్నం, సంగారెడ్డి జిల్లా చింతలచెరువుకు
- రూ.63.62 లక్షల నకిలీ, కాలం తీరిన విత్తనాలు, మందుల పట్టివేత
- నకిలీ విత్తనాలు, మందులు విక్రయిస్తున్న రెండు ముఠాల్లోని ఏడుగురి అరెస్ట్
- మీడియాకు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్

**అక్షరదర్బార్, హనుమకొండ:**

తీగలాగితే డొంక కదిలింది. పక్కా సమాచారంతో హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం, వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామాల్లో దాడులు జరిపిన పోలీసులు విచారణలో లభించిన సమాచారంతో హైదరాబాద్ లోని మోహిదీపట్నం, సంగారెడ్డి జిల్లా చింతలచెరువు గ్రామంలో రూ.63.62 లక్షల విలువగల నకిలీ, కాలం తీరిన పురుగుమందులు, విత్తనాలు పట్టుకున్నారు. వీటితో పాటు 166 కిలోల నకిలీ విత్తనాలు, 800 లీటర్ల గడ్డి మందు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసరమైన సామాగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రెండు వేరువేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకుని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువుతీరిన పురుగుమందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని టాస్క్ ఫోర్స్, పరకాల, గీసుకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో జయదీప్ గౌతమ్, ముద్దంగుల ఆదిత్య, మాచబోయిన తిరుపతి, అన్నం కుమారస్వామి, బెరిరెడ్డి మర్రిరెడ్డి, తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, విజయ్ జోసెఫ్ ఉన్నట్లు సీపీ తెలిపారు. వీరిలో జయదీప్ గౌతమ్, ఆదిత్య మోహిదీపట్నం, మాచపోయిన తిరుపతి పరకాల మండలం నాగారం, అన్నం కుమారస్వామి గణపురం మండలం చెల్పూరు, బెరిరెడ్డి మర్రి రెడ్డి ఎలుకుర్తి హవేలీ, సందీప్ రెడ్డి, విజయ్ జోసెఫ్ సంగారెడ్డి జిల్లా వాసులని సీపీ ప్రకటించారు. పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, పరకాల పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి పరకాల మండలం నాగారం గ్రామంలోని ఫర్టిలైజర్ షాప్ యజమాని మాచబోయిన తిరుపతి ఇంటిపై దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగుమందులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడిని విచారించగా అతడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు హైదరాబాదులో మోహిదీపట్నం ప్రాంతంలోని నకిలీ పురుగుమందులు తయారు చేస్తున్న గోదాంపై దాడి చేసి రూ.57.44 లక్షల నకిలీ, కాలం తీరిన పురుగుమందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలో బెరిరెడ్డి మర్రిరెడ్డి ఇంటిపై దాడి చేసి కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. నిందితుడిని విచారించగా అతడు ఇచ్చిన సమాచారంతో సంగారెడ్డి జిల్లా చింతలచెరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, విజయ్ జోసెఫ్ ఇండ్ల నుంచి రూ.6.18 లక్షల విలువగల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 800 లీటర్ల గడ్డి మందును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్ స్పెక్టర్లు బాబూలాల్, సార్ల రాజు, పరకాల ఇన్ స్పెక్టర్ క్రాంతికుమార్, ఏఏవో సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్, పరకాల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు

## పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

**నకిలీ, కాలం తీరిన విత్తనాలు, పురుగుమందులుగాని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చెప్పారు. తక్కువ ధరతో ఎవరైనా విత్తనాలు, పురుగు మందులు గాని అమ్ముతామంటే నమ్మవద్దని రైతులను కోరారు. లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలు, పురుగుమందులను, ఎరువులను కొనాలని రైతులకు సూచించారు. విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ, కాలం తీరిన విత్తనాలు, పురుగుమందులు అమ్మే వ్యక్తుల సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సీపీ కోరారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల, మామునూరు ఏసీపీలు సతీష్ బాబు, వెంకటేష్, పరకాల ఇన్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.**



# ఇంటింటికి ఆరు మొక్కలు

- వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

అక్షరదర్బార్, ములుగు: జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్ లో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావులతో కలసి అటవీ, డీఆర్డీఓ, నీటిపారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, జిల్లా విద్య, మునిసిపల్, పట్టణ అభివృద్ధి అధికారులు, పోలీసులు, పశుసంవర్ధక, ఆరోగ్యం, వైద్య, కుటుంబం, విద్యుత్తు, గిరిజన సంక్షేమం, ఐటీడీఏ అధికారులతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహరీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాల్లో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని చెప్పారు. రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

అక్షరదర్బార్, జనగామ: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని పి ఇందిర సాగు చేస్తున్న మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, రైతులు నష్టపోవడం జరగదని, అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2 వేల మంది రైతులు సుమారు 7000 ఎకరాలలో సాగు చేస్తున్నారని, ఈ ఆర్థిక సంవత్సరంలో 2025- 26 కు గాను 3,500 ఎకరాల లక్ష్యంగా పెట్టుకోగా 45 మంది రైతులకు చెందిన 1716 ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగు రైతులతో మాట్లాడారు కోతుల బెడద ఉండదని, వడగండ్ల వానలు వచ్చినా ఆయిల్ ఫామ్ కు నష్టం ఉండదని చెప్పారు. కలెక్టర్ వెంట ఆయిల్ ఫామ్ ఉద్యాన అధికారి రవికాంత్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి శశి తదితరులు ఉన్నారు.





# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లా?



- ప్రభుత్వాలు మారితే లబ్ధిదారులు మారుతారా?
- గత ప్రభుత్వంలో అర్హులైన వారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు అర్హత కోల్పోయారు
- ఏకపక్షంగా ఇండ్లు కేటాయిస్తారా?
- అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గంలో ఎంపికైన లబ్ధిదారులను తీసేసి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఆ పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ చొరవతో పరకాల నియోజకవర్గంలో గృహాలక్ష్మీ పథకానికి 3వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి అధికారులు తిరిగి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి కలెక్టర్ల ద్వారా పంపిణీ చేశామని, కానీ అవి ఇప్పుడు చెల్లవా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారితే అర్హులు, లబ్ధిదారులు మారతారా అంటూ ప్రభుత్వంపై న్యాయస్థానం మొట్టికాయలు వేసి మరి లబ్ధిదారులకు న్యాయం చేయాలని హుకుం జారీ చేసిందని, కోర్టు తీర్పు తమకు వ్యతిరేకంగా రావడంతో ఎమ్మెల్యే అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టి తమ పార్టీ కార్యకర్తలకు, అనుచరులను ఎంపిక చేశారని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

**బీజేపీ వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు**

అక్షర దర్బార్, చిట్యాల : వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం బీజేపీ చిట్యాల మండల కేంద్రంలో మండల కార్యవర్గ సమావేశం చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లింగంపల్లి ప్రసాద్ రావు హాజరై మాట్లాడుతూ ప్రధాని మోడీ సారథ్యంలో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ రావుల రాకేష్ బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య మండల ఉపాధ్యక్షులు సుధా గాని శ్రీనివాస్ నల్ల శ్రీనివాస్ రెడ్డి చింతల రాజేందర్ మండల కార్యదర్శి చెన్నవేని సంపత్ బిజెపి సీనియర్ నాయకులు మాచర్ల రఘు, కంచ కుమారస్వామి బూత్ అధ్యక్షులు వల్లల ప్రవీణ్ తీగల వంశీ తిరుపతి జైపాల్ చందు వివేక్ తోట్ల మహేష్ గొప్పగాని రాజు మాదారపు రాజు శ్యామల వెంకటేశ్వర్లు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.





# 'లోగోస్ పాస్టర్స్' కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్ళ పల్లి మండల నూతన లోగోస్ పాస్టర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నికను శుక్రవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా ఆకినపల్లి గ్రామానికి చెందిన పాస్టర్ బాబు ఉపాధ్యక్షుడిగా ముట్లపల్లి గ్రామానికి చెందిన పాస్టర్ జ్యోతి బాబు మొట్లపల్లి, సెక్రెటరీగా సంసోను. పోతుగల్లు, జాయింట్ సెక్రెటరీ పిలిప్పు పర్లపల్లి, ట్రెజరర్ స్టీఫెన్ కొర్కిశాల, కార్య వర్గ సభ్యులు పాస్టర్ ప్రకాష్ , పాస్టర్ థామస్,గౌరవ అధ్యక్షులు పాస్టర్ జాకబ్ . పర్లపల్లి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాస్టర్స్ అసోసియేషన్ (ఈ సి) మెంబెర్స్ పాస్టర్ ఐజక్ పాస్టర్ జోసెఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బడిబాట కరపత్రం విడుదల

అక్షర దర్బార్, ఆత్మకూర్ : ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామసభలో ఎంపీపీఎస్, జెడ్పీఎస్ఎస్ పాఠశాలల బడిబాట కరపత్రాలను విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల లక్ష్మణరావు అన్నారు. విద్యార్థి సంపూర్ణ వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు తోడ్పడతాయని హైస్కూల్ హెచ్ఎం నిర్మల అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి అన్నారు. కందిబండ పాఠశాల హెచ్ఎం అనురాధ మాట్లాడుతూ విద్యార్థుల నమోదుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ సురేష్, కోటి,కుమారస్వామి సుకన్య, పుష్ప,కుమార్, అరుణ, మణమ్మ, బుజ్జమ్మ, రాధ పాల్గొన్నారు.




# మొగుళ్ళపల్లి మండలంలో బడిబాట

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి : మొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి మొగుళ్ళ పల్లి ఎంఈఓ లింగాల కుమారస్వామి అధ్యక్షత వహించి గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలోనే,నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసానికి ప్రభుత్వ పాఠశాలలో విద్య విద్యార్థులకు ఎంతగానో తోడ్పడతాయని మొగుళ్ళ పల్లి ఎంఈఓ లింగాల కుమారస్వామి పేర్కొన్నారు అనంతరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులతో కరపత్రాలను విడుదల చేశారు అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలు గ్రామం పుర ప్రముఖులు విద్యార్థులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,




# మృతుల కుటుంబాలకు గండ్ర గౌతం పరామర్శ

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: మండలంలోని బంగ్లాపల్లి మాజీ సర్పంచ్ కరాబు రజిత భర్త అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, పర్లపల్లి గ్రామానికి చెందిన చంద వనమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను, ఆకినపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గడ్డం శ్రీధర్ తండ్రి గడ్డం రామస్వామి మరణించగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు, జీఆర్ఎమ్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అదే విధంగా ఏలవేణ శ్రీనివాస్ ప్రమాదంలో గాయపడి, కోలుకుంటున్న అతడిని కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.


# రాష్ట్రంలో చీకటి పాలన

- కాంగ్రెస్ కమీషన్ల ప్రభుత్వంగా మారింది
- ఎమ్మెల్సీ మధుసూదనాచారి

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో ఏడాదిన్నరగా చీకటి పాలన సాగుతున్నదని మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేబినెట్ మీటింగ్ కొండంత రాగం తీసి ఏదో పాడినట్లుగా ఉందని సెటైర్ వేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై కేబినెట్ లో నిర్ణయం తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని.. మూడు సార్లు ఇవ్వాల్సిన రైతుబంధు ఒక్కసారి మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల సర్కార్ గా మారిందని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే మూర్ఖత్వంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీకి రెండు పగుళ్లు వస్తే 18 నెలలుగా మరమ్మతులు చేయని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని హెచ్చరించారు.



అక్షర దర్బార్ Voice of the people www.aksharadarbar.com శుక్రవారం 06.06.2025 05




- కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుపై విచారిస్తున్న ఘోష్ కమిషన్
- నాడు ఆర్థిక మంత్రిగా విడుదల చేసిన నిధులపైనా ప్రశ్నలు
- దోషులెవరో ముున్ముందు ప్రజలే తేలుస్తారు..
- నాపై గన్ గురిపెట్టినా నేను అబద్ధం చెప్పను : ఈటల
- విచారణ తర్వాత మీడియాతో చిట్ చాట్

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ కుంగుబాటుతో పాటు అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ హయాంలో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ కమిషన్ ఎదుట బహిరంగ విచారణకు హాజరయ్యారు. కమిషన్ సభ్యులు హైదరాబాద్ లోని బీఆర్కే భవన్ లో విచారణ చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ఈటల విడుదల చేసిన నిధులు, క్యాబినెట్ తీర్మానాలపై కమిషన్ అనేక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తున్నది. ఈటల ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరి, ఆ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. మేడిగడ్డ కుంగుబాటు అంశంలో ఇప్పటికే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు సైతం నోటీసులు అందుకున్నారు. 9న హరీశ్ రావు, 11న కేసీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉన్నది. కమిషన్ ఎదుట ఇప్పటికే ఇరిగేషన్ శాఖలో బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన ఈఎన్సీలు, సీఈలు, పలువురు ఉన్నతాధికారులు విచారణకు హాజరయ్యారు. వారంతా కేసీఆర్ కనుసన్నల్లోనే ప్రాజెక్ట్ పనులు కొనసాగాయని కమిషన్కు వివరించినట్లు వార్తలు బయటకు వచ్చాయి. ఈ క్రమంలో ఈటల, కేసీఆర్, హరీశ్ రావు విచారణ తర్వాత ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో.. అన్నది వేచి చూడాల్సిందే.

## ఎక్కడైనా నిజమే చెప్తా : ఈటల

**కమిషన్ ఎదుట విచారణకు హాజరైన తర్వాత ఈటల రాజేందర్ కొద్దిసేపు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, నిధుల కేటాయింపు తదితర అంశాలన్నీ నాటి సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు మాత్రమే చూసుకున్నారని, వాటి విషయంలో తాను నిర్వహించిన ఆర్థికశాఖ పాత్ర ఏమీలేదని చెప్పుకొచ్చారు. ప్రాజెక్ట్ నిర్మాణంపై నాడు కేసీఆర్ క్యాబినెట్ సమావేశం నిర్వహించారని, దీనిపై ఒక సబ్ కమిటీ కూడా ఏర్పాటైందని, కమిటీ చైర్మన్ గా హరీశ్ వ్యవహరించారని గుర్తుచేశారు. అంతవరకే తనకు అవగాహన ఉందని వెల్లడించారు. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిగా సాంకేతికతతో కూడిన అంశమని, దానితో రాజకీయ నేతలకు సంబంధం ఏముంటుందని తిరిగి ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి తొలుత రూ.63 వేల కోట్లు అవసరమనే అంచనా ఉండేదని, తర్వాత అది కాస్త రూ.82 వేలకు పెరిగిందన్నారు. నిర్మాణం కోసం కాళేశ్వరం కార్పొరేషన్ పేరుతో నాటి ప్రభుత్వం తీసుకున్న రుణాలతోనూ తనకేమీ సంబంధం లేదన్నారు. తన తలపై గన్ పెట్టి అడిగినా తాను అబద్ధం చెప్పనని, కాళేశ్వరం విషయంలో దోషులెవరో ప్రజలే తేలుస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా కమిషన్ రిపోర్టులను బయటపెట్టాలని విజ్ఞప్తి చేశారు. రిపోర్టులను రాజకీయాలకు వాడుకోవద్దని హితవు పలికారు. దోషులకు కఠిన శిక్షలు అమలయ్యేలా చూడాలని మీడియా ముఖంగా కోరారు.**

# సమగ్ర వ్యవసాయ విధానంతో అధిక లాభాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



అక్షరదర్బార్, చెన్నారావుపేట: మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమం చెన్నారావు పేట మండలం అమీన్ బాద్ గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్ళు, చీడ పీడల ప్రభావం తగ్గించవచ్చని, అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని సూచనలు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం, నేలలో భూసారం పెరుగుతుందని, అధిక దిగుబడి రకాల గురించి వివరించారు.

# 'బక్రీద్'ను శాంతియుతంగా జరుపుకోవాలి



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్:ప్రజలందరూ కలిసి మెలిసి శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని చిట్యాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ డి మల్లేష్ తెలిపారు. శుక్రవారం 'అక్షర దర్బార్' తో మాట్లాడుతూ చిట్యాల సర్కిల్ పరిధిలోని మండలంలోని మైనార్టీ సోదరులు ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని అన్నారు. చిట్యాల సర్కిల్ పరిధి మత సామరస్యానికి ప్రతీకగా కొనసాగుతున్నదని అన్నారు. ఏమైనా సమస్యలుంటే డయల్ 100కిగాని, స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సర్కిల్ పరిధిలోని ఎస్సైలు ఉన్నారు

# గుండెపోటుతో తహసీల్దార్ మృతి

- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ మండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆయన భౌతిక కాయానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహసీల్దార్లు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విధి నిర్వహణలో నిత్యం ప్రజల పక్షాన నిబద్దతతో పనిచేసిన శ్రీపాల్ రెడ్డి మరణవార్త చాలా బాధాకరమని ఎమ్మెల్యే నాయిని విచారం వ్యక్తం చేశారు. శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# 'నాగూర్ల' పరామర్శ

## సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం బంగ్లా పల్లె గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కరాబ్ రజిత భర్త యువరాజ్ అనారోగ్య కారణాలతో గత వారం రోజుల క్రితం మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని గత రెండు రోజుల క్రితం తెలంగాణ తొలి సభాపతి సిరికొండ మధుసూదనా చారి పరామర్శించారు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు వరమర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు మొగుళ్ళ పల్లి సర్పంచుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి నేతృత్వంలో మృతుడి కుటుంబానికి 31 వేల రూపాయలను నాగూర్ల చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో మెట్టిపెల్లి మాజీ సర్పంచ్ ఏకాంబర సుగుణ రామారావు గణేష్ పల్లి మాజీ సర్పంచ్లు తిప్పారపు యుగంధర్ మొగుళ్లపల్లి మాజీ ధర్మారావు లడే మహేందర్ మొట్లపల్లి మాజీ సర్పంచ్ నరహరి పద్మ వెంకట రెడ్డి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కొడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915